కూలిందెట్లా? మింగిందెవరు?

వాడుకలోనే 80,377.36 కోట్ల నీటిపంపిణీ వ్యవస్థ
విజయవంతంగా కొనసాగుతున్న కాళేశ్వర ఎత్తిపోతలు
ఎల్లంపల్లి నుంచి కొండపోచమ్మకు గోదావరి పరుగులు

అయినా లక్ష కోట్లు వృథా అంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం
మరోవైపు నీటి పంపిణీకి దీన్ని వాడుతామంటూ ప్రకటన
కాళేశ్వరానికి ఖర్చుచేసిందే రూ.93,872 కోట్ల నిధులు

మేడిగడ్డ కుంగింది.. కాళేశ్వరం కథ ఒడిసింది.. ప్రాజెక్టు పనికిరాదు.. లక్ష కోట్లు వృథా.. తడిబ్లైంక్ మొదలు ప్రతి పక్షంలో ఉండగా, ఇప్పుడూ కాంగ్రెస్, కొందరు కుహనా మేధావులు చేస్తున్న వాదనలివి. ప్రాజెక్టు పనితీరుపై మీనమేషు అనగాహన లేకుండా చేస్తున్న అడ్డగోలు మాటలివి. మరి అదే నిజమైతే ఎల్లంపల్లి నుంచి కొండపోచమ్మ వరకు జలగర్జనలెక్కడివి? గోదావరి జలాలు పరుగున కొండపోచమ్మ సిగకెట్ట చేలనయ్? మేడిగడ్డ బరాజ్‌లో ముత్తం 85 గేట్లు. కుంగింది 2 పిల్లర్లు. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లో నీటి లీకేజీలున్నా వాటిని అధికారులు నిరోధించారు. అయినా కాళేశ్వరం ప్రాజెక్టు పనిరాకుండా పోలేదు. ఎల్లంపల్లి నుంచి కొండపోచమ్మ వరకు పంపులు జలగర్జన చేస్తున్నాయి. సొరంగాలు తవ్వి, కాలువల్లోకి జాలు, కొండలను ఎగబాకుతున్న గోదావరి జలాలను కాళేశ్వరం ప్రాజెక్టు ఎదురెక్కిస్తూనే ఉన్నవి. మరి లక్ష కోట్లు అనినీతి ఎక్కడ జరిగింది? ఎలా జరిగింది? ఈ ప్రచారంలో వాస్తవమేమిటి? అనే అంశాలపై తెలంగాణ సమాజం ముందు ఖుల్లంఖుల్లంగా తెలిపేందుకు 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం

(మాతృక రచనకుమార్)

హైదరాబాద్, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ): నీళ్లు లేకనే తెలంగాణ బీడైంది. రైతు ఆత్మహత్యలకు నెలవైంది. ఐకుకు పాక్కి లైంది. ఆ నీళ్ల కోసమే రతాబ్దాల పాటు తండ్లాడి.. వాటిని ఒడిసిపట్టా లని ఆరాటపడింది. ఆ పోరాటంలోంచి పుట్టిందే కాళేశ్వరం. 2016లో రూ.81,911 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణానికి టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. 2023 వరకు ముత్తంగా ఖర్చు చేసింది రూ.93,872 కోట్లు. అందులోనూ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కోసం 2016 వరకు ఖర్చుచేసిన నిధులు రూ.10,146.64 కోట్లు. ఈ నిధులను మినహాయిస్తే కాళేశ్వరం ప్రాజెక్టు కోసం సక రంగా ఖర్చుచేసింది రూ.83,725.36 కోట్లు. మరి ప్రాజెక్టు నిర్మా ణంలో రూ.లక్ష కోట్లు అనినీతి ఎక్కడ జరిగింది? ఎలా జరిగింది? అంటే అది పచ్చి అబద్ధం అని తేలిపోతున్నది. ప్రాజెక్టుపై రాజకీయ దుష్ప్రచారం తప్ప మరేమీ లేదని తేటతెల్లమవుతున్నది. కాంగ్రెస్ నేతల మాటల్లో దొల్లతనాన్ని ఈ గణాంకాలే బయటపడుతున్నాయి.

వినియోగంలోనే 80,377.36 కోట్ల నీటిపంపిణీ వ్యవస్థ

కాళేశ్వరం ప్రాజెక్టును 7 లింకులుగా విభజించారు. అందులో మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి వరకు నీటి తరలింపు వ్యవస్థనంతటినీ లింక్1గా నిర్ణయించారు. ఇందులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లతోపాటు వాటికి సంబంధించిన 8 పంప్‌హౌజ్‌లు ఉన్నాయి. లింక్1 పంప్‌హౌజ్‌లన్నీ ఎప్పుడంటే అప్పుడు వినియోగించుకునేం దుకు సిద్ధంగా ఉన్నాయి. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లో సాధారణంగా అన్ని బరాజ్‌లో కనిపించే సీపేజీ సమస్యలు ఉన్నాయి. వాటిని కూడా ఇప్పటికే గ్రౌటింగ్ చేసి నీటి నిల్వకు సిద్ధం చేశారు. ఇక సమస్యల్లా ఒక్క మేడిగడ్డ బరాజ్‌లోనే. అది కూడా 7వ బ్లాక్‌లోని 20, 21వ పిల్లర్లు మాత్రమే. అక్కడ కూడా అండర్‌మైనింగ్ జరిగి పిల్లర్ కింది ఇసుక కొట్టుకుపోవటం వల్ల కుంగింది. అక్కడ ఆ సమస్య మినహా బరాజ్‌లో మిగతా 6 బ్లాక్‌లలో ఎలాంటి సమస్య లేదు. గేట్లన్నీ సమ రంగానే పనిచేస్తున్నాయి. ఇటీవల భారీ వరద వచ్చినా మేడిగడ్డ బరా జ్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తలేదు. ప్రస్తుతం మేడిగడ్డ మినహా కాళేశ్వరం ప్రాజెక్టులోని ఏ లింకులోనూ సమస్యలేవు. అన్నీ విజయ వంతంగా పనిచేస్తున్నాయి. అందుకు ప్రస్తుతం ఎల్లంపల్లి నుంచి కొండపోచమ్మసాగర్ వరకు నీటిఎత్తిపోతలే సజీవసాక్ష్యం. ఈ లెక్కన మేడిగడ్డ బరాజ్‌కు వెచ్చించిన రూ.3,348 కోట్లు మినహా రూ.80,377.36 కోట్లు వినియోగంలోనే ఉన్నాయి.

ఏనాడూ ఎల్లంపల్లి పూర్తిగా నింపలే

ఎల్లంపల్లి ప్రాజెక్టును తామే నిర్మించామని కాంగ్రెస్ సర్కారు చెప్పున్న గొప్పలన్నీ ఒట్టిమాటలే. ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసినా దానిని వినియోగంలోకి తీసుకురాలేదన్నది అంతే వాస్తవం. ఎల్లం పల్లి ప్రాజెక్టును జలయజ్ఞంలో భాగంగా 2004లో రూ.3,177 కోట్లతో చేపట్టారు. తెలంగాణ వచ్చేనాటికి ప్రాజెక్టుపై రూ.3,947.27 కోట్లు ఖర్చుపెట్టారు. అంటే ముత్తంగా 20.16 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో చేపట్టిన ఈ రిజార్వాయర్‌లో తెలంగాణ ఏర్పడేనాటికి ఏనాడూ 5 టీఎంసీలకు మించి జలాలను నిల్వ చేయలేదంటే పరిస్థి తిని అర్థం చేసుకోవచ్చు. కారణం తీసుకోవచ్చు. కారణం భూసేకరణ పూర్తి చేయకపోవటం, ముంపు బాధితులకు పునరావాసం కల్పించకపోవడమే. ప్రాజెక్టు కోసం మొత్తంగా 27,387.1ఎకరాల భూమిని సేకరించాల్సి ఉండగా, 18,778 ఎకరాలను మాత్రమే సేకరించింది. ఇక పునరావాసం కల్పన కోసం 13,296 ఇండ్లను నిర్మించాల్సి ఉండగా, 1,448 ఇండ్లను మాత్రమే పూర్తిచేసింది. అరకొర ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీటినిల్వ వల్ల లక్షిణ్టేపేట బ్రిడ్జి మునిగిపోయి ఆదిలాబాద్, కరీంన గర్ జిల్లాలకు రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. అక్కడ హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉన్నా అది పూర్తి చేయలేదు. కానీ తెలం గాణ ఏర్పాటు తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం మరో రూ.2,052.73 కోట్లను వాటి కోసం వెచ్చించింది. బరాజ్‌ను 2016లో పూర్తిస్థా యిలో వినియోగంలోకి తేనుకొన్నారు.

కమీషన్ కోసం కట్టిందెవరు?

కమీషన్ కోసమే ప్రాజెక్టును కట్టారని కాంగ్రెస్ నేతల ఆరోపణల్లో నిజమెంత? అని పరిశీలిస్తే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా 12.20 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు 2007లో రూ.17,875 కోట్లతో ప్రతిపాదించారు. మరో 4.20లక్షల ఎకరాల ఆయకట్టును ప్రాజెక్టులో చేర్చి మొత్తంగా 16.40 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని నిర్ణయించి మొత్తం ప్రాజెక్టు వ్యయాన్ని రూ.38,500 కోట్లకు పెంచారు. ప్రాజెక్టు పిరిగిన ఆయకట్టు 34 శాతం కాగా, ప్రాజెక్టు వ్యయాన్ని ఏకంగా 115 శాతానికి పెంచారు. ఆ తర్వాత 2010లో డీపీఆర్ సమర్పించాలనే ప్రాజెక్టు వ్యయాన్ని రూ.45,000 కోట్లకు.. అంటే దాదాపు 15 శాతం పెంచారు. ఆ లెక్కన పేనుకున్నా ఆదే ప్రాజెక్టును యథాతథంగా ఇప్పటి రేట్లు ప్రకారం చేపట్టిన దాదాపు రూ.లక్ష కోట్లకు చేరుతుంది.

ఇదిలాఉంటే ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణానికి ముత్తంగా 85 వేల ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, 2012 నాటికి 2,685 ఎక రాలు మాత్రమే సేకరించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అంతేగాకుండా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులోని అన్ని ప్యాకేజీల పను లకు సర్వే పర్చింటేజీను తొలుత 0.43 నుంచి 0.50 శాతంగా నిర్ణ యించారు. తరువాత 2 నుంచి 3.50 శాతానికి పెంచారు. మొత్తంగా సర్వేను 172.12 కోట్లు మాత్రమే. కానీ ఒప్పందాలు చేసు కునే నాటికే ఆ ఖర్చును ఏకంగా రూ.1,211.23 కోట్లకు పెంచారు. ఎక్కడైనా లిఫ్ట్ ఇరిగేషన్ పనుల్లో ముందుగా హెడ్‌వర్క్స్ పూర్తిచే స్తారు. అంటే నీటి ఎత్తిపోతలకు సంబంధించిన పంప్‌హౌజ్‌లు, బరా జ్‌లు, రిజార్వాయర్లు తదితర పనులు అన్నమాట. ఆ తర్వాత నీటి పంపిణీ వ్యవస్థ కాల్వలు, ఉప కాల్వలు, పిల్ల కాల్వలను క్రమానుగ తంగా చేపడతారు. కానీ నాటి కాంగ్రెస్ సర్కారు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో అతి కీలకమైన హెడ్‌వర్క్స్‌ను వదిలి కేవలం కాల్వలను మాత్రమే తవ్వి వదిలిపెట్టింది. మిలిలైజేషన్ అడ్వాన్స్‌ల కింద రూ.వేల కోట్లు దండుకున హెడ్‌వర్క్స్‌ను గాలికి వదిలిపెట్టింది. తెలం గాణ ఏర్పడేనాటికే దాదాపు పీసీపీ ప్రాజెక్టుపై ముత్తంగా రూ.11 వేల కోట్లకుపైగా పనులు చేశారంటే కమీషన్ కోసం కేవలం కాల్వల పనులు చేసేందువలనే తేలిపోతున్నది.

మిడ్‌మానేరునూ పూర్తిచేయలె

వరద రాదంటు తప్పితాకున్నా ఎస్సారెస్పీపై 1990లో వరద కాల్వకు శ్రీకారం చుట్టారు. ముత్తంగా 22 టీఎంసీలతో 2,20,000 ఎకరాలకు సాగునీళ్వాలను ప్రణాళిక సిద్ధం చేశారు. అందులో మొదటగా ఎస్సారెస్పీ వద్ద ముప్పాల్ నుంచి హెడ్‌రెగ్యులేటర్ ద్వారా వరదను 43.30 కిలోమీటర్ల గ్రావిటీ ద్వారా కోనరావుపేట పెద్దవాగుకు తరలించాలి. పెద్దవాగుపై కోరుట్ల వద్ద రజర్వాయర్ నిర్మించాలి. అక్కడి నుంచి 66.45 కిలోమీటర్ల దూరంలో మనవాడ సమీపంలోని మిడ్‌మానేరుకు తరలించాలి. అక్కడ రజర్వాయర్ నిర్మించాలి. ఆ తర్వాత మిడ్ మానేరు నుంచి ఎత్తిపోతల ద్వారా 63.34 కిలోమీటర్ల దూరంలో గౌరవెల్లి గ్రామసమీపాన పర్వీస్ రజర్వాయర్‌కు తర లించాలి. అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా 125 కిలోమీటర్ల దూరంలో ఆలేరుకు తరలించాలి. నాటి పాలకులు వరదకాల్వ తవ్వారు. అన్నీ మరచారు. ఎగువ నుంచి వరద వస్తే తప్ప ప్రాజెక్టు మనుగడ లేదు. తెలంగాణ ఏర్పడేనాటికి మధ్యమా నేరు, కోతపల్లి, గౌరవెల్లి రజార్వాయర్లకు శంకుస్థాపన చేసినా పనులు పూర్తికాలేదు.

తెలంగాణ ఏర్పడేనాటికి 44 ఏండ్లలో 28.48 శాతం మేరకు నీటి నిల్వసామర్థ్యం తగ్గిపోయింది. మరోవైపు మహాత్మ్య బాల్టీ, ఇతర ప్రాజెక్టుల నిల్వంచి గోదావరిని దిగ్బంధంచటంతో వరద మార్గం మూసుకుపోయింది. దీంతో వరదకాల్వ ప్రాజెక్టే ప్రాణ్యతకంగా మారిన దస్థితి. కానీ కాళేశ్వరం ప్రాజెక్టుతో వరద కాల్వను అనుసంధానించంటంతో అబద్ధపు జీవధారగా మారింది. ఎస్సారెస్పీకి నీటిని తరలించేందుకు కూడా ఇదే ప్రధా నంగా నిలుస్తున్నది. ఎస్సారెస్పీ నుంచి మధ్యమానేరు వరకు వరదకాల్వ ముత్తం 122 కిలోమీటర్ల పొడవునా జీవనలలా మారింది. వరద ఆధారంగా రూపొందించిన మిడ్‌మానేరుకు కూడా నేడు కాళేశ్వరం ప్రాజెక్టే జీవధారగా నిలిచింది.

రూ.కోట్ల విలువైన అదనపు పనులు

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగానే నిర్మిం చిన రిజార్వాయర్లు, పంప్‌హౌజ్‌లు, కాల్వలే కాదు ఇంకా రూ.వేల కోట్లు వెచ్చించి నిర్మించిన అదనపు నిర్మాణాలు ఉన్నాయి. అవన్నీ వినియోగించుకునే అవకాశం ఉన్నది. మల్లన్నసా గర్ ప్రాజెక్టు నుంచి నిజాంసాగర్, సింగూరు ప్రాజె క్టులను నింపే అవకాశం కలిగింది. అందుకోసం ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి నిర్మాణాలను చేప ట్టింది. వరదకాల్వను దాదాపు 34 కూములను (ట. ట్) నిర్మించింది. వరదకాల్వ, కాకతీయ కెనాలను అనుసంధానం చేసింది. ఎల్ఎండీ నుంచి కాకుండా నేరుగా కాళేశ్వరం ఎత్తిపోతల జలాలను అందించే వెసులుబాటును ఏర్పాటు చేసింది. ఎస్సారెస్పీకి నీటిని ఎత్తిపోసే ప్రయత్నం చేసింది. అందుకు పంప్‌హౌజ్‌లను నిర్మించింది. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగానే అనేక అదనపు నిర్మాణాలు, ఓటీలు, చెరువుల నీళ్లన్నీ నింపడం వంటి పనులను కూడా రూ.కోట్లు ఖర్చుపెట్టి పూర్తిచేసింది. నేడు ఆ వనరు లన్నీ వినియోగంలోనే ఉన్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ సైతం ఆ వనరులను వినియోగిస్తామని బాహాటంగానే ప్రకటించింది. మరి అలాంటప్పుడు రూ.లక్ష కోట్లు అనినీతి ఎక్కడ జరిగింది? ఎలా జరి గింది? అనేది కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సమా జానికి చెప్పాలి.

1

లక్ష్మీ (మేడిగడ్డ) బరాజ్
నీటి నిల్వ సామర్థ్యం: 16.17 టీఎంసీలు
85 రేడియల్ గేట్లు
నిర్మాణ వ్యయం: రూ.3,348 కోట్లు

లక్ష్మీ పంప్‌హౌజ్ (మేడిగడ్డ)
నిర్మాణ వ్యయం: రూ.4,721 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: 40 మెగావాట్ల సామర్థ్యమున్న 11 మోటర్లతో అన్నివిధాలుగా సిద్ధంగా ఉంది. ఎప్పుడంటే అప్పుడు పంపింగ్ చేసుకోవచ్చు.



ఇది పవేండ్ల క్రితం లేదు.. దీనిని కేసీఆర్ కట్టించారు.
ప్రస్తుత పరిస్థితి: బరాజ్‌లో మొత్తంగా 85పిల్లర్లు. 7 బ్లాక్‌లు. 1.63కిమీ పొడవు. ఇందులో 7వ బ్లాక్‌లోని 20,21పిల్లర్లు కుంగిపోయాయి. మిగాతా అన్ని గేట్లు, బ్లాక్‌లు సురక్షితంగానే ఉన్నాయి.

2

సరస్వతి (అన్నారం) బరాజ్
నీటి నిల్వ సామర్థ్యం: 10.87 టీఎంసీలు
66 గేట్లు, బరాజ్ పొడవు 1.27 కి.మీ.
నిర్మాణ వ్యయం: రూ.2,327 కోట్లు

సరస్వతి (అన్నారం) పంప్‌హౌజ్
నిర్మాణ వ్యయం: రూ.3,004 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: 40 మెగావాట్ల సామర్థ్యం ఉన్న 8 మోటర్లు ఉన్నాయి. ఎప్పుడంటే అప్పుడు వినియోగించుకునేందుకు ఇది సిద్ధంగా ఉంది.

ఇది పవేండ్ల క్రితం లేదు.. దీనిని కేసీఆర్ సర్కారు నిర్మించింది.
ప్రస్తుత పరిస్థితి: బరాజ్‌లో రెండు చోట్ల సీపేజీలను గుర్తించారు. వాటిని కూడా గ్రౌటింగ్ చేశారు. ప్రస్తుతం నీటిని నిల్వ చేసి మరోసారి పరీక్షించాల్సి ఉంది.

3

పార్వతి (సుందిళ్ల) బరాజ్
నీటి నిల్వ సామర్థ్యం: 8.83 టీఎంసీలు
బరాజ్ పొడవు 1.45 కి.మీ, 74 రేడియల్ గేట్లు
నిర్మాణ వ్యయం: రూ.1,672 కోట్లు

పార్వతి (సుందిళ్ల) పంప్‌హౌజ్
నిర్మాణ వ్యయం: రూ.2,869 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: 40 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 9 మోటర్లు ఉన్నాయి. ఎప్పుడంటే అప్పుడు పంపులను ప్రారంభించి ఎల్లంపల్లి బరాజ్‌లోకి నీటిని ఎత్తిపోసుకోవచ్చు.

ఇది పవేండ్ల క్రితం లేదు.. దీనిని కేసీఆర్ సర్కారు నిర్మించింది.
ప్రస్తుత పరిస్థితి: బరాజ్‌లో సీపేజీలు ఉండగా వాటిని కూడా గ్రౌటింగ్ చేశారు. ప్రస్తుతం నీటి నిల్వకు సిద్ధంగా ఉంది.

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం ఇలా..
కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిపాదిత వ్యయం
రూ.81,911 కోట్లు
కాళేశ్వరం మొత్తం ఖర్చు
రూ. 93,872 కోట్లు
అందులో 2016 వరకు
పీసీఎస్ఎస్ కోసం ఖర్చు
రూ. 10,146.64 కోట్లు
అంటే ప్రాజెక్టుపై నికరంగా చేసిన ఖర్చు
రూ. 83,725.36 కోట్లు
(మేడిగడ్డ బరాజ్ కోసం వెచ్చించిన రూ.3,348 కోట్లు మినహాయిస్తే ఇప్పటికీ 80,377.36 కోట్ల నిలువైన ఆస్తులు వినియోగంలోనే ఉన్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు సైతం వాటిని వినియో గించుకుంటామని వెల్లడించింది)

4

ఎల్లంపల్లి బరాజ్
నీటి నిల్వ సామర్థ్యం: 20.18 టీఎంసీలు
నిర్మాణ వ్యయం: రూ.5,400 కోట్లు
ప్రస్తుత నీటి నిల్వ: 20.18 టీఎంసీలు
ప్రస్తుత పరిస్థితి: దీనిని 2004లో కాంగ్రెస్ ప్రారంభించినా 5 టీఎంసీలకు మించి నిల్వ చేయలేదు. రాష్ట్ర సర్కారు తరువాత కేసీఆర్ దీనిని పూర్తిచేశారు. 2016నుంచే ఎఫ్ఆర్ఎల్‌వరకు నీటి నిల్వను ప్రారంభించారు.

ప్రాణహిత-చేవేళ్ల, కాళేశ్వరం ప్రాజెక్టు మధ్య తేడాలు

వివరాలు	ప్రాణహిత చేవేళ్ల	కాళేశ్వరం	అదనం
ప్రాజెక్టు విలువ (కోట్లలో)	రూ.38,500 కోట్లు (2007 రేట్ల ప్రకారం)	రూ.81,911.1 కోట్లు (2016 రేట్లు)	రూ.43,411.1 కోట్లు
కొత్త ఆయకట్టు	16.40 లక్షల ఎకరాలు	19.23 లక్షల ఎకరాలు	2.83 లక్షల ఎకరాలు
స్థిరీకరణ ఆయకట్టు	ఏమీ లేదు	18.60 లక్షల ఎకరాలు	18.60 లక్షల ఎకరాలు
ఎత్తిపోతల జలాలు	160 టీఎంసీలు	195 టీఎంసీలు	35 టీఎంసీలు
బరాజ్‌ల సంఖ్య	1	3	2
రిజార్వాయర్ల సంఖ్య	7	17	10
మొత్తం నీటి నిల్వ	14.7 టీఎంసీలు	141.7 టీఎంసీలు	127 టీఎంసీలు
నీటిసరఫరా వ్యవస్థ నిడివి	1,055 కిలోమీటర్లు	1,832 కిలోమీటర్లు	777 కిలోమీటర్లు
పిల్లర్ల సంఖ్య	22	20	-
మోటర్ల మొత్తం సామర్థ్యం	3,466 మెగావాట్లు	4,627 మెగావాట్లు	1161 మెగావాట్లు
లబ్ధపొందే జిల్లాలు	7	13	6

5

నంది పంప్‌హౌజ్ (ప్యాకేజీ 6)
నిర్మాణ వ్యయం: రూ.5,405 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: సిద్ధంగా ఉంది. నిన్నమొన్నటివరకు కూడా నీటిని ఇక్కడి నుంచి పంపింగ్ చేశారు. మిడ్‌మానేరుకు ఈ సీజన్‌లో ఇప్పటికే దాదాపు 12టీఎంసీలకు పైగా జలాలను తరలించారు.

నంది రిజార్వాయర్ (ప్యాకేజీ 7)
నిర్మాణ వ్యయం: రూ.1,738 కోట్లు
ధర్మారం మండలం నందిమేడారంలో ఉన్నది. రామడుగు మండలం గాయత్రి (లక్ష్మీపూర్) పంప్ హౌజ్‌కు నీటి తరలింపు కోసం ఇక్కడి పాత చెరువుపై రజార్వాయర్‌గా కేసీఆర్ హయాంలోనే దస్తరించారు. పూర్తగా వినియోగంలోనే ఉన్నది.
ప్రస్తుత నీటి నిల్వ: 0.50 టీఎంసీలు

11

మల్లన్నసాగర్ టు దౌల్తాబాద్ కెనాల్ నెట్‌వర్క్
నిర్మాణ వ్యయం: రూ.520.50 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: కాలువల ద్వారా నీటి తరలింపు కొనసాగుతున్నది.

మల్లన్నసాగర్
నీటినిల్వ సామర్థ్యం: 50 టీఎంసీలు
నిర్మాణ వ్యయం: రూ.7,372.92 కోట్లు
ఇదీ పవేండ్ల క్రితం లేదు. కేసీఆర్ హయాంలోనే నిర్మించారు.
ప్రస్తుత పరిస్థితి: ఈ సీజన్‌లోనూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నీటిని పంపింగ్ చేస్తున్నది. సీడబ్ల్యూసీ మార్గదర్శకాల ప్రకారం ఇప్పటివరకు 15టీఎంసీలు నింపగా, ఈ ఏడాది 20టీఎంసీల వరకు నింపాలని నిర్ణయించారు.
ప్రస్తుత నీటి నిల్వ: 17.85 టీఎంసీలు

10

మల్లన్నసాగర్-ముల్కపల్లి-బస్వాపూర్ కెనాల్ నెట్‌వర్క్, సొరంగాలు
నిర్మాణ వ్యయం: రూ.1,339 కోట్లు
ఇదీ కేసీఆర్ హయాంలోనే నిర్మించారు.
ప్రస్తుత పరిస్థితి: నీటి సరఫరా వ్యవస్థ పూర్తిగా సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఓటీ 2 ద్వారా యాదాద్రి టింపుల్ సమీపంలోని గండి చెరువును గతేడాది పూర్తిగా నింపారు.

బస్వాపూర్ రిజర్వాయర్
నీటి నిల్వ సామర్థ్యం: 11.39 టీఎంసీలు
నిర్మాణ వ్యయం: రూ.1,565 కోట్లు
ఇదీ కేసీఆర్ హయాంలోనే నిర్మించారు.
ప్రస్తుత పరిస్థితి: ఇప్పటికే జలాల తరలింపు వెట్ రన్ పూర్తయింది. సర్వం సిద్ధంగా ఉంది. నిర్వాసితులకు దాదాపు రూ. 400కోట్ల పరిహారం చెల్లిస్తే నీటి నిల్వను ఎప్పుడంటే అప్పుడు ప్రారంభించవచ్చు.
ప్రస్తుతం నీటి నిల్వ: 0.31టీఎంసీలు

9

కొండపోచమ్మ సాగర్
నీటి నిల్వ సామర్థ్యం: 15 టీఎంసీలు
నిర్మాణ వ్యయం: రూ.1,718 కోట్లు
ప్రస్తుతం నీటి నిల్వ: 10.09 టీఎంసీలు
ప్రస్తుత పరిస్థితి: ఇదీ కేసీఆర్ నిర్మించారు. సీడబ్ల్యూసీ మార్గదర్శకాల ప్రకారం ఇప్పటివరకు 8టీఎంసీల జలాలను నింపగా, ఈ ఏడాది 11టీఎంసీల వరకు నింపాలని నిర్ణయించారు. ఈ సీజన్‌లో ఇప్పటికే నీటినిల్వను ప్రారంభించారు. ప్రస్తుతం 10.09టీఎంసీలు నిల్వ ఉన్నాయి.

మల్లన్నసాగర్ టు కొండపోచమ్మసాగర్
మర్మూక్ పంప్‌హౌజ్, కెనాల్ నెట్‌వర్క్
నిర్మాణ వ్యయం: రూ.2,646.77 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: ఇదీ కేసీఆర్ సర్కారు నిర్మించింది. ప్రస్తుతం వినియోగంలోనే ఉన్నది. ఈ సీజన్‌లో ఇప్పటికే 6టీఎంసీలను తరలించారు.

8

రంగనాయకసాగర్ (ప్యాకేజీ 12)
నీటి నిల్వ సామర్థ్యం: 3 టీఎంసీలు
నిర్మాణ వ్యయం: రూ.497 కోట్లు
ప్రస్తుత నీటి నిల్వ: 2.62టీఎంసీలు
ప్రస్తుత పరిస్థితి: ఇదీ పవేండ్ల క్రితం లేదు. కేసీఆర్ హయాంలోనే నిర్మించారు. ఈ సీజన్‌లోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీటిని నిల్వ చేస్తున్నది.

రంగనాయకసాగర్ టు మల్లన్న సాగర్ (తుక్కాపూర్ పంప్‌హౌజ్)
నిర్మాణ వ్యయం: రూ.3,553.92 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: 43 మెగావాట్ల సామర్థ్యంతో 8 మోటర్లు ఉన్నాయి. ఇప్పుడు కూడా జలాలను ఎత్తి శ్రీశైలమరువెళ్లి మల్లన్నసాగర్‌లోకి పంపింగ్ చేస్తున్నారు

7

అనంతసాగర్, తిప్పాపూర్ సర్జ్‌పూల్, పంప్‌హౌజ్ (ప్యాకేజీ 10)
నీటి నిల్వ సామర్థ్యం: 3.5 టీఎంసీలు
నిర్మాణ వ్యయం: రూ.3,135 కోట్లు
ప్రస్తుత నీటి నిల్వ: 2.93 టీఎంసీలు
ప్రస్తుత పరిస్థితి: ఇదీ కేసీఆర్ హయాంలోనే నిర్మించారు. ప్రస్తుతం మిడ్‌మానేరు నుంచి రజార్వాయర్‌లోకి పంపింగ్ విజయవంతంగా కొనసాగుతున్నది.

అన్నపూర్ణ-రంగనాయకసాగర్ (చందాపూర్ పంప్‌హౌజ్) (ప్యాకేజీ 11)
నీటి నిల్వ సామర్థ్యం: 3.5 టీఎంసీలు
నిర్మాణ వ్యయం: రూ.3,373 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: ఇదీ కేసీఆర్ నిర్మించారు. చందాపూర్ వద్ద నిర్మించిన పంపుహౌజ్‌లో 134 మెగావాట్ల సామర్థ్యం ఉన్న 4 మోటర్లు ఉన్నాయి. ప్రస్తుతం రంగనాయకసాగర్ రజార్వాయర్‌లోకి ఇక్కడి నుంచి నింపాలా అంతకాయం లేకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తున్నది.

1) లింక్ 1 (3 బరాజ్‌లు, లిఫ్ట్‌లు) రూ.17,941 కోట్లు
2) లింక్ 2 (ఎల్లంపల్లి-మిడ్‌మానేరు) రూ.16,325.01 కోట్లు
3) లింక్ 3 (ఎంఎంఆర్- అప్పర్‌మానేరు) రూ.1,258.00 కోట్లు
4) లింక్ 4 (ఎంఎంఆర్-కొండపోచమ్మ) రూ.27,654.47 కోట్లు
5) లింక్ 5 (అనికట్-చిట్నూల వరకు) రూ.2,202.45 కోట్లు
6) లింక్ 6(మల్లన్నసాగర్-సింగూరు) రూ.1,216.42 కోట్లు
7) లింక్ 7 (ఎస్కారెస్పీ- భూంపల్లి) రూ.4,068.38 కోట్లు

6

గాయత్రి పంప్‌హౌజ్ (ప్యాకేజీ 8)
ఇది కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్‌లో భూగర్భంలో కేసీఆర్ హయాంలోనే నిర్మించారు.
నిర్మాణ వ్యయం: రూ.5,397 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: ఇక్కడ 139 మెగావాట్ల సామర్థ్యమున్న పంపులు సిద్ధం ఉన్నాయి. శ్రీరామసాగర్‌కు జలాశయానికి ఎప్పుడంటే అప్పుడు జలాలను తరలించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటికే 12టీఎంసీలకు పైగా జలాలను ఇటీవల వర్షాలు కురిసే సమయం వరకు తరలించారు.

మలకపేట రజార్వాయర్, పంప్‌హౌజ్‌లు (ప్యాకేజీ 9)
నీటి నిల్వ సామర్థ్యం: 3 టీఎంసీలు
నిర్మాణ వ్యయం: రూ.513 కోట్లు
ప్రస్తుత పరిస్థితి: ఇదీ కేసీఆర్ హయాంలోనే పూర్తయింది. మిడ్‌మానేరు నుంచి ఎప్పుడంటే అప్పుడు జలాలను రజార్వాయర్‌కు తరలించవచ్